# మన విశ్వం

manavishwam.com

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక

MANA VISHWAM TELUGU DAILY

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 101 | ఆదివారం 27 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ.5 | PRGI, NO : TGTEL/26/A4450 | ఎడిటర్ : నమిండ్ల ప్రమోద్


## మూడు రోజులు.. బ్యాంకులకు తాళం!

- 28 నుంచి 30 వరకు దేశవ్యాప్త సమ్మె
- ఐదు రోజుల పనివారమే ప్రధాన డిమాండ్
- ప్రభుత్వ రంగ బ్యాంకుల సేవలపై తీవ్ర ప్రభావం
- నేడు ఆదివారమైనా ప్రభుత్వ బ్యాంకులు ఓపెన్
- యూపీఐ, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు కొనసాగనున్న అవకాశం

వివరాలు 2లో..

# ఇక.. వద్దిరాజు వంతు!


### ఖమ్మం టు మహబూబాబాద్.. బీఆర్ఎస్ కొత్త వ్యూహం!

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** ఉమ్మడి ఖమ్మంలో కాంగ్రెస్ బలాన్ని ఎదుర్కోవాలి.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజకీయ ప్రభావానికి ధీటుగా పార్టీని నిలబెట్టాలి.. అదే సమయంలో ఉమ్మడి వరంగల్‌లోని మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల్లో గులాబీ జెండాకు మళ్లీ పట్టు పెంచాలి. ఈ రెండు లక్ష్యాలతో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ అధిష్ఠానం రాజకీయ ప్రాధాన్యం పెంచుతోందా?.. తాజా పరిణామాలతో ఇదే ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. వద్దిరాజు విషయంలో బీఆర్ఎస్ వేస్తున్న అడుగులు ఈ చర్చకు బలం చేకూరుస్తున్నాయి. రెండోసారి రాజ్యసభకు అవకాశం ఇచ్చిన పార్టీ.. ఆ తర్వాత పార్లమెంటరీ పార్టీ పగ్గాలను ఆయన చేతిలో పెట్టింది. ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లోనూ ఆయన క్రియాశీలత పెరుగుతోంది. రైతులు, సాగునీరు, విద్యుత్ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో పాటు ఉమ్మడి ఖమ్మంలో పార్టీ కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారు.

**అసలు లెక్క ఖమ్మంలోనే!**

ఉమ్మడి ఖమ్మంలో కాంగ్రెస్‌కు ప్రస్తుతం బలమైన నాయకత్వం ఉంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,

మిగతా 2లో..



- రవిచంద్రకు వరుసగా పెరుగుతున్న రాజకీయ ప్రాధాన్యం
- పొంగులేటి ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గులాబీ పార్టీ కొత్త ఎత్తు?
- పువ్వాడ, తాతా మధు, నామాకు తోడుగా మరో బలమైన నేత
- మహబూబాబాద్, డోర్నకల్‌లోనూ పార్టీ బలోపేతంపై గురి
- రాజకీయ-ఆర్థిక-సామాజిక సమీకరణాలే ప్రధాన అస్త్రాలు
- ఇనుగుర్తి కాంగ్రెస్ నేతల చేరికలతో మరింత బలపడిన చర్చ







# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి!

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రకటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన మన్మోహన్‌సింగ్ సేవలను దేశం సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీలో ఆయన జ్ఞాపకార్థం సముచిత స్మారక విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్ వద్ద హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్‌సింగ్

మిగతా 2లో..

- కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- ఢిల్లీలో సముచిత స్మారక విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడని ప్రశంస
- దేశ ఆర్థిక దిశను మార్చిన సరళీకరణ విధానాల రూపశిల్పి
- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్‌సింగ్ విగ్రహం, స్మారక పార్కు ఆవిష్కరణ
- తెలంగాణ ఏర్పాటు బిల్లుపై ఆయన సంతకాన్ని పార్కులో నిక్షిప్తం

ఒక్కో అంగన్‌వాడీ నుంచి

# నెలకు వెయ్యి!

- మూడు నెలలకు రూ.63 వేల లంచం డిమాండ్
- మెట్‌పల్లి సీడీపీఓ దరోజు పద్మను పట్టుకున్న ఏసీబీ
- 21 కేంద్రాల నుంచి నెలనెలా వసూళ్ల ఆరోపణ
- రూ.63 వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన అధికారిణి




**జగిత్యాల, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల వ్యాఖ్యలు రాయకుండా ఉండేందుకు ఒక్కో కేంద్రం నుంచి నెలకు రూ.వెయ్యి చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మెట్‌పల్లి శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సీడీపీఓ) దరోజు పద్మ ఏసీబీకి చిక్కారు. మూడు నెలలకు 21 అంగన్‌వాడీ కేంద్రాల నుంచి మొత్తం రూ.63 వేలు తీసుకుంటుండగా

మిగతా 2లో..

# పూరిగుడిసె కనిపించొద్దు!

- ప్రతి అర్హ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు: పొంగులేటి
- తొలి విడతలో 4.50 లక్షలు.. రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లు
- దసరా నాటికి 2.18 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యం
- జనగామలో 500 పూరిళ్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సాయం
- అసంపూర్తి ఇళ్ల పూర్తికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు చేయూత
- జనగామ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు రూ.2 కోట్లు.. మున్సిపాలిటీకి రూ.25 కోట్లు




**జనగామ, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** రాష్ట్రంలో పూరిగుడిసె కనిపించకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, విడతల వారీగా ప్రతి అర్హ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా పేదల సంక్షేమ కార్యక్రమాల అమలులో వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 500మంది

మిగతా 2లో..

# పాలిచ్చే బర్రెను వదిలి..

## తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు!

- కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు
- రైతుబంధు మూడుసార్లు ఎగ్గొట్టిందని ఆరోపణ
- కరెంట్ కోతలు, యూరియా కొరతతో పాత రోజులు వచ్చాయంటూ విమర్శ
- పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు సమాధానం చెప్పాలని పిలుపు
- 2028లో కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని ధీమా




**హైదరాబాద్, సెప్టెంబర్ 26(మన విశ్వం):** రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో పాలిచ్చే బర్రెను వదులుకొని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత పాలనకు, ఇప్పటి పరిస్థితులకు మధ్య తేడాను ప్రజలు

మిగతా 2లో..

# సర్కార్‌తో యుద్ధం.. ఖైరతాబాద్‌లో పోటీ!



- విద్య, వైద్య రంగాలపై పోరాటం ప్రకటించిన కవిత
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో చిన్నారుల మరణాలు పెరుగుతున్నాయని ఆరోపణ
- ఇకపై జిల్లాలవారీగా ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల సందర్శన
- ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ బరిలో ఉంటుందని స్పష్టీకరణ
- అఫిడవిట్‌కు మించి రూపాయి ఆస్తి ఉన్నా ఇచ్చేస్తానని సవాల్

వివరాలు 2లో..




# 'ఎస్టీ' సర్టిఫికెట్లతో.. ఎంబీబీఎస్ సీట్లకు ఎసరు!

- ఇతర రాష్ట్రాలకు చెందిన 37 మంది అభ్యర్థుల ధ్రువపత్రాలపై అనుమానం
- కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిశీలనలో వెలుగులోకి వ్యవహారం
- తొమ్మిది మందికి ఇప్పటికే ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు
- ఆ తొమ్మిది ప్రవేశాల రద్దుకు నిర్ణయం.. ధ్రువపత్రాలు ఎలా వచ్చాయి?.. సీట్ల వరకు వెళ్లిందెలా?

వివరాలు 2లో..

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

# ఒత్తిడికి బందీ అవుతున్న జీవితం

మనిషి జీవితం సులభం కావడానికి సాంకేతికత పెరిగింది. అవకాశాలు విస్తరించాయి. సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. కానీ అదే సమయంలో మనసుకు ప్రశాంతత దూరమవుతోంది. ఉద్యోగంలో లక్ష్యాలు, చదువులో పోటీ, ఆర్థిక అవసరాలు, కుటుంబ బాధ్యతలు, భవిష్యత్తుపై ఆందోళన... ఇలా ప్రతి అడుగులోనూ ఒత్తిడి వెంటాడుతోంది. విజయాన్ని అందుకోవాలనే పరుగులో విశ్రాంతి, కుటుంబం, స్నేహాలు చివరకు మనిషి తనకోసం కేటాయించాల్సిన సమయాన్నీ కోల్పోతున్నాడు. ఈ పరిస్థితి ఆధునిక జీవన విధానం ముందు ఉంచుతున్న తీవ్రమైన సవాలు.

ఒత్తిడిని సాధారణ విషయంగా తీసిపారేయడం ప్రమాదకరం. కొంతకాలం కొనసాగితే నిద్రలేమి, చిరాకు, ఆందోళన, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీర్ఘకాలం కొనసాగుతున్న ఒత్తిడి శారీరక ఆరోగ్యంపైనా ప్రభావం చూపవచ్చు. అందుకే శరీరానికి జ్వరం వచ్చినప్పుడు ఎంత సహజంగా వైద్య సహాయం కోరుతామో, మనసు ఇబ్బంది పడుతున్నప్పుడు కూడా అంతే సహజంగా సహాయం కోరగల వాతావరణం ఏర్పడాలి.

ముఖ్యంగా యువతపై పెరుగుతున్న ఒత్తిడిని విస్మరించలేం. చదువులో మార్కుల నుంచి ఉద్యోగం వరకు ప్రతిచోటా పోటీ. దీనికి సామాజిక మాధ్యమాలు మరో కోణాన్ని జోడించాయి. ఇతరుల విజయాలు, సంపద, విహారాలు, జీవనశైలిని నిరంతరం చూస్తూ తమ జీవితాన్ని వాటితో పోల్చుకునే పరిస్థితి పెరిగింది. తెరపై కనిపించేదే సంపూర్ణ జీవితం కాదన్న వాస్తవాన్ని గుర్తించకపోతే అసంతృప్తి, ఆత్మన్యూనత పెరిగే ప్రమాదం ఉంది.

మరోవైపు మనుషుల మధ్య సంభాషణ తగ్గుతోంది. ఒకే ఇంట్లో ఉంటున్నా ఒక్కొక్కరు ఒక్కో తెరకు పరిమితమవుతున్నారు. సమస్యను చెప్పుకునే మనిషి, ఓపికగా వినే కుటుంబ సభ్యుడు లేదా స్నేహితుడు ఉండటం కూడా మానసిక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. బాధను మనసులోనే దాచుకోవడం కన్నా విశ్వసనీయమైన వారితో పంచుకోవడం, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవడం ఆరోగ్యకరమైన నిర్ణయం.

మానసిక సమస్యలను 'బలహీనత'గా చూసే దృక్పథం కూడా మారాలి. మానసిక ఆరోగ్యం వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు; కుటుంబాలు, విద్యాసంస్థలు, కార్యాలయాలు, సమాజం కలిసి పట్టించుకోవాల్సిన అంశం. విద్యార్థులకు సలహా సేవలు, ఉద్యోగులకు ఆరోగ్యకరమైన పని వాతావరణం, అవసరమైన వారికి అందుబాటులో నిపుణుల సహాయం ఉండేలా వ్యవస్థలు బలోపేతం కావాలి.

అన్నింటికంటే జీవనశైలిలో సమతుల్యత అవసరం. తగిన నిద్ర, వ్యాయామం, కుటుంబంతో గడిపే సమయం, ఇష్టమైన పనులకు కొంత చోటు, డిజిటల్ ప్రపంచానికి అప్పుడప్పుడు విరామం-ఇవన్నీ మనసుకు ఉపశమనాన్ని ఇవ్వగలవు. అయితే తీవ్రమైన లేదా నిరంతర మానసిక సమస్యలకు ఇవే ప్రత్యామ్నాయ చికిత్సలు కావు; అవసరమైనప్పుడు వైద్యులు లేదా మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ముఖ్యం.

జీవితంలో విజయం అవసరమే. కానీ ఆ విజయాన్ని అందుకునే క్రమంలో మనశ్శాంతినే కోల్పోతే ఆ పరుగుకు అర్థం ఏముంటుంది? సంపాదనతో పాటు సంతోషం, పనితో పాటు విశ్రాంతి, సాంకేతికతతో పాటు మానవ సంబంధాలు ఉండాలి. వేగంగా పరిగెత్తడమే అభివృద్ధి కాదు-ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించగలగడమూ అభివృద్ధే. మనసును కాపాడుకోవడం కూడా జీవితాన్ని కాపాడుకోవడమే.

**- నమిండ్ల. ప్రమోద్, ఎడిటర్**

# ఇక.. వద్దిరాజు వంతు!

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కీలక నేతలుగా ఉన్నారు. ముఖ్యంగా పొంగులేటికి జిల్లాలో తనకంటూ రాజకీయ వర్గం, విస్తృత పరిచయాలు ఉన్నాయి. అధికార బలం కూడా తోడవడంతో ఆయన ప్రభావాన్ని ఎదుర్కోవడం బీఆర్ఎస్‌కు ప్రధాన రాజకీయ సవాలుగా మారింది. దీంతో ఒక్క నేతతో మరో నేతను ఎదుర్కొనేందుకు బదులు సమష్టి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే వ్యూహాన్ని బీఆర్ఎస్ అనుసరిస్తోందన్న చర్చ జరుగుతోంది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు వంటి నేతలకు తోడుగా వద్దిరాజును మరింత క్రియాశీలం చేస్తే ఉమ్మడి ఖమ్మంలో పార్టీకి అదనపు బలం చేకూరుతుందన్న లెక్క ఉన్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

వద్దిరాజు నేపథ్యం కూడా ఈ లెక్కకు సరిపోతుందన్న అభిప్రాయం ఉంది. వ్యాపార రంగం నుంచి వచ్చిన ఆయనకు ఆర్థిక స్థోమతతో పాటు ఖమ్మం--వరంగల్ ప్రాంతాల్లో విస్తృత పరిచయాలు ఉన్నాయి. 2024 రాజ్యసభ ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన కుటుంబ ఆస్తుల విలువ దాదాపు రూ.100 కోట్లుగా ప్రకటించారు. రాజకీయ, వ్యాపార, సామాజిక పరిచయాలను పార్టీ విస్తరణకు ఉపయోగించుకునే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

**ఖమ్మంతో ఆగని వ్యూహం!**

వద్దిరాజు విషయంలో బీఆర్ఎస్ లెక్క ఖమ్మంతోనే ముగియడం లేదన్నదే మరో ఆసక్తికర అంశం. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి ఆయన స్వగ్రామం. ఉమ్మడి వరంగల్‌లోనూ ఆయనకు సుదీర్ఘ సామాజిక, రాజకీయ సంబంధాలు ఉన్నాయి. దీంతో ఖమ్మం నుంచి మహబూబాబాద్ వరకు విస్తరించిన రాజకీయ బెల్ట్‌లో పార్టీని బలోపేతం చేయడానికి ఆయన సేవలను ఉపయోగించుకోవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా మహబూబాబాద్, డోర్నకల్‌లో క్షేత్రస్థాయి శ్రేణులను బలోపేతం చేయడం, పాత నాయకత్వాన్ని క్రియాశీలం చేయడం, ఇతర పార్టీల్లోని అసంతృప్త నేతలను ఆకర్షించడం వంటి అంశాల్లో ఆయన పాత్ర పెరగవచ్చన్న చర్చ జరుగుతోంది.

**ఇనుగుర్తి చేరికలతో కొత్త చర్చ**

ఈ సమయంలోనే తెలంగాణ భవన్‌లో జరిగిన తాజా చేరికలు రాజకీయ ఆసక్తిని మరింత పెంచాయి. మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వద్దిరాజు స్వగ్రామం నుంచే జరిగిన ఈ చేరికల వెనుక ఆయన కీలకంగా వ్యవహరించారన్న చర్చ స్థానిక రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. సామాజిక సమీకరణం కూడా బీఆర్ఎస్ వ్యూహంలో కీలకంగా మారవచ్చు. మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన వద్దిరాజును ముందుకు తీసుకురావడం ద్వారా ఖమ్మం--మహబూబాబాద్ ప్రాంతాల్లో బీసీ వర్గాల్లో పార్టీ బలాన్ని పెంచుకునే అవకాశం ఉందన్న రాజకీయ విశ్లేషణ ఉంది.

అయితే ఈ పరిణామాలను ఇప్పుడే 'పొంగులేటి వర్సెస్ వద్దిరాజు'గా తేల్చడం తొందరపాటే. బీఆర్ఎస్ కూడా అలాంటి వ్యూహాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ వద్దిరాజుకు వరుసగా దక్కుతున్న బాధ్యతలు, ఖమ్మంలో పెరుగుతున్న క్రియాశీలత, మహబూబాబాద్‌తో ఆయనకున్న అనుబంధం, తాజాగా ఇనుగుర్తి నుంచి జరిగిన చేరికలు మాత్రం కొత్త రాజకీయ సమీకరణంపై చర్చకు బలం చేకూరుస్తున్నాయి.

మొత్తానికి గులాబీ పార్టీ ముందున్న లక్ష్యం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి ఖమ్మంలో కోల్పోయిన పట్టును తిరిగి సాధించడం.. కాంగ్రెస్ బలమైన నాయకత్వాన్ని సమష్టిగా ఎదుర్కోవడం.. అక్కడి నుంచి మహబూబాబాద్, డోర్నకల్ వరకు పార్టీని బలోపేతం చేయడం. ఈ మూడు లక్ష్యాలకు బీఆర్ఎస్ కొత్త అస్త్రంగా వద్దిరాజును సిద్ధం చేస్తోందా? రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్!

# మూడు రోజులు.. బ్యాంకులకు తాళం!

**28 నుంచి 30 వరకు దేశవ్యాప్త సమ్మె**

**ఐదు రోజుల పనివారమే ప్రధాన డిమాండ్**

**ప్రభుత్వ రంగ బ్యాంకుల సేవలపై తీవ్ర ప్రభావం**

**నేడు ఆదివారమైనా ప్రభుత్వ బ్యాంకులు ఓపెన్**

**యూపీఐ, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు కొనసాగనున్న అవకాశం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తం కావాల్సిన సమయం వచ్చింది. ఐదు రోజుల బ్యాంకింగ్ వారాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమైంది. సెప్టెంబర్ 22న జరిగిన సయోధ్య చర్చల్లో ఐదు రోజుల పనివారం అంశంపై పరిష్కారం లభించకపోవడంతో సమ్మెను కొనసాగించాలని ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయి. యూఎఫ్‌బీయూ తొలుత ఐదు రోజుల బ్యాంకింగ్‌తో పాటు పనితీరు ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని ఉపసంహరించుకోవాలని ప్రధానంగా డిమాండ్ చేసింది. ప్రోత్సాహక పథకాన్ని కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసినా, ఐదు రోజుల పనివారం డిమాండ్‌పై నిర్ణయం రాకపోవడంతో సమ్మె కొనసాగుతోంది. ఇదే డిమాండ్‌పై సెప్టెంబర్ 11న ఒకరోజు సమ్మె కూడా జరిగింది. సమస్య పరిష్కారం కాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మె చేపట్టే ప్రతిపాదన కూడా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది.

**శాఖా సేవలపై ప్రభావం**

మూడు రోజుల సమ్మె కారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో శాఖల ద్వారా జరిగే నగదు లావాదేవీలు, చెక్కుల క్లియరెన్స్, రుణాలు తదితర ఉద్యోగుల సహాయం అవసరమైన సేవలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఎస్‌బీఐ సహా పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు ముందుగానే ఖాతాదారులకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించాయి. అయితే అన్ని బ్యాంకులు పూర్తిగా మూతపడతాయని చెప్పలేం. కొత్తతరం ప్రైవేటు బ్యాంకుల్లో సాధారణ కార్యకలాపాలు కొనసాగే అవకాశం ఉంది. యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏటీఎం వంటి డిజిటల్, స్వయం సేవా మార్గాలు అందుబాటులో ఉండనున్నాయి.

**నేడు ఆదివారమైనా బ్యాంకులు ఓపెన్**

వరుసగా బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం ప్రత్యేక చర్య తీసుకుంది. సెప్టెంబర్ 27 ఆదివారం అయినప్పటికీ అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సాధారణంగా పనిచేయనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ అధికారికంగా ప్రకటించింది. బ్యాంకు శాఖలు, కార్యాలయాలు, ఏటీఎం అనుసంధాన శాఖలు, కరెన్సీ చెస్ట్‌లు పనిచేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చింది. అయితే ఆదివారం విధులకు హాజరయ్యే అంశంపై కొన్ని ఉద్యోగ సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అందువల్ల ఖాతాదారులు శాఖకు వెళ్లేముందు తమ బ్యాంకు నుంచి వచ్చిన తాజా సమాచారాన్ని నిర్ధారించుకోవడం మంచిది. ఎస్‌బీఐ మాత్రం తన అన్ని శాఖలు సెప్టెంబర్ 27న పనిచేస్తాయని ప్రకటించింది.

**నెలాఖరులోనే సమ్మె**

సెప్టెంబర్ 30 బ్యాంకుల అర్ధవార్షిక ఖాతాల ముగింపు రోజు కావడంతో ఈ సమ్మెకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. ఖాతాల సర్దుబాటు, ట్రెజరీ, మార్కెట్ కార్యకలాపాలకు ఈ రోజు కీలకమని కేంద్ర ఆర్థిక శాఖ పేర్కొంది. సెప్టెంబర్ 26 నాలుగో శనివారం కావడంతో బ్యాంకులకు సెలవు. 27 ఆదివారం కాగా, ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రభుత్వ రంగ, గ్రామీణ బ్యాంకులను తెరవాలని నిర్ణయించింది. ఆ తర్వాత 28 నుంచి 30 వరకు సమ్మె జరగనుంది. దీంతో అత్యవసరంగా శాఖలో చేయాల్సిన లావాదేవీలను ఖాతాదారులు ముందుగానే పూర్తి చేసుకోవడం మంచిది.

# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి!

(మొదటిపేజీ తరువాయి)

స్మారక పార్కు, విగ్రహాన్ని ముఖ్యమంత్రి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్‌సింగ్ అందించిన సేవలను గుర్తుచేశారు. ఆర్థిక సలహాదారుగా, భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్‌సింగ్ చేపట్టిన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక మలుపుగా నిలిచాయని పేర్కొన్నారు.

**తెలంగాణకు ఆయన సంతకం ఓ చరిత్ర**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అప్పటి యూపీఏ ప్రభుత్వం, సోనియాగాంధీతో పాటు ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ పాత్రను రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో మన్మోహన్‌సింగ్ నాయకత్వానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలోనూ అధికారికంగా కృతజ్ఞత తెలిపింది. తెలంగాణ ఏర్పాటు బిల్లుపై మన్మోహన్‌సింగ్ చేసిన సంతకాన్ని స్మారక పార్కులో నిక్షిప్తం చేశామని, సందర్శకులకు అది కనిపించేలా ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. విద్యాహక్కు, సమాచార హక్కు, గ్రామీణ ఉపాధి హామీ, ఆహార భద్రత వంటి కీలక చట్టాలు, పథకాల ద్వారా సామాన్యుల జీవితాల్లో మార్పునకు మన్మోహన్‌సింగ్ పాలన దోహదపడిందని సీఎం పేర్కొన్నారు. దేశ శ్రేయస్సు కోసం పనిచేసిన గొప్ప రాజనీతిజ్ఞుడికి భారతరత్న ఇవ్వడంలో రాజకీయాలకు తావుండకూడదన్నారు. తెలంగాణ ఎంపీలు కూడా ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తాలని కోరారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, ఆర్థికవేత్త మోహన్ గురుస్వామితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ‘ఎస్టీ’ సర్టిఫికెట్లతో.. ఎంబీబీఎస్ సీట్లకు ఎసరు!

వరంగల్, సెప్టెంబర్ 26 (మన విశ్వం): తెలంగాణ ఎంబీబీఎస్ ప్రవేశాల్లో ఎస్టీ రిజర్వేషన్ కోటాకు సంబంధించిన ధ్రువపత్రాల వ్యవహారం కలకలం రేపుతోంది. ఇతర రాష్ట్రాలకు చెందిన 37 మంది అభ్యర్థులు ఎస్టీ కోటా కింద సమర్పించిన ధ్రువపత్రాల ప్రామాణికతపై అనుమానాలు తలెత్తడంతో కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పరిశీలన చేపట్టింది. వీరిలో తొమ్మిది మందికి ఇప్పటికే ఎంబీబీఎస్ సీట్లు కేటాయించినట్లు గుర్తించడంతో వారి ప్రవేశాలను రద్దు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎంబీబీఎస్ ప్రవేశాల సందర్భంగా సమర్పించిన రిజర్వేషన్ ధ్రువపత్రాలను పరిశీలించే క్రమంలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మొత్తం 37 మంది ఇతర రాష్ట్రాల అభ్యర్థుల పత్రాలపై సందేహాలు తలెత్తడంతో వాటి ప్రామాణికతను సంబంధిత అధికారులతో పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే సీట్లు పొందిన తొమ్మిది మంది వ్యవహారమే ఇప్పుడు కీలకంగా మారింది. ధ్రువపత్రాలపై అనుమానాలు ఉన్న అభ్యర్థులు సీట్ల కేటాయింపు దశ వరకు ఎలా వెళ్లారు? పత్రాల పరిశీలనలో ఎక్కడ లోపం జరిగింది? వాటిని ఏ అధికారులు జారీ చేశారు? అన్న ప్రశ్నలు ముందుకొస్తున్నాయి.

రిజర్వేషన్ కోటాలో అనర్హులు సీట్లు పొందితే దాని ప్రభావం నేరుగా అర్హులైన గిరిజన విద్యార్థుల అవకాశాలపైనే పడుతుంది. దీంతో తొమ్మిది ప్రవేశాల రద్దుతోనే సరిపెట్టకుండా మొత్తం 37 మంది సమర్పించిన ధ్రువపత్రాల మూలాలను పూర్తిస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది.

37 మంది ధ్రువపత్రాలపై అనుమానం.. తొమ్మిది మందికి ఇప్పటికే ఎంబీబీఎస్ సీట్లు.. ఇప్పుడు వాటి రద్దుకు నిర్ణయం! ఈ వ్యవహారంలో ఇక తేలాల్సింది.. ఆ ‘ఎస్టీ’ ధ్రువపత్రాల అసలు కథే!

# పాలిచ్చే బర్రెను వదిలి.. తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు!

(మొదటిపేజీ తరువాయి)

గమనిస్తున్నారని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాతీర్పును గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ సమయం ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయానికే రైతుబంధు సొమ్ము రైతుల ఖాతాల్లో పడేదని, ప్రస్తుత ప్రభుత్వం మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిందని ఆరోపించారు. విద్యుత్ కోతలు, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపైనా కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభమయ్యే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన వారంతా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో సమాధానం చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ఇంకా రెండేళ్ల పాలనా కాలం ఉన్నప్పటికీ ఆ పార్టీ నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ చేరికలు మరింత పెరుగుతాయని అన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# సర్కార్‌తో యుద్ధం.. ఖైరతాబాద్‌లో పోటీ!

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పోరాటం చేపడతామని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఏటా వేలాది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోపించారు. పరిపాలన చేతకాకపోతే పక్కకు తప్పుకోవాలంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు.

ఆదిలాబాద్ రిమ్స్ ఘటనను ప్రస్తావించిన కవిత.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తాను సేకరించిన సమాచారం ప్రకారం 2020-21లో 6 వేల మంది, 2022-23లో 4,933 మంది, 2024-25లో 3,853 మంది చిన్నారులు మృతి చెందారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గతేడాది 1,046 మంది చిన్నారులు మరణించారని చెప్పారు. ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయడం లేదని, ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు.

ఇకపై టీఆర్ఎస్ నాయకులు జిల్లాలవారీగా ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రజల ముందుకు తీసుకొస్తారని కవిత ప్రకటించారు. ఆసుపత్రులతో పాటు పాఠశాలల్లో కనీస వసతులపైనా దృష్టి పెడతామన్నారు. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన కచ్చితంగా పోటీ చేస్తుందని కవిత ప్రకటించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీ వైపు వెళ్లే రాజకీయాలను ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. తన ఫామ్‌హౌస్‌పై వస్తున్న ఆరోపణలను ఆమె ఖండించారు. తన భూముల్లో ఆక్రమణ లేదని, చెరువు పూర్తి నీటిమట్టం పరిధిలోనూ భూమి లేదని పేర్కొన్నారు. తన అఫిడవిట్‌లో ప్రకటించిన దానికంటే రూపాయి విలువైన అదనపు ఆస్తి ఉన్నట్లు నిరూపించినా ఆ ఆస్తిని ఇచ్చేస్తానని సవాల్ చేశారు. ఫామ్‌హౌస్‌లు, కేసుల పేరుతో ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ప్రభుత్వంపై ఆరోపించారు. సాగునీరు, తాగునీటి సమస్యలపైనా త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని కవిత వెల్లడించారు.

# పూరిగుడిసె కనిపించొద్దు!

(మొదటిపేజీ తరువాయి)

అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించారు.

**తొలి విడత 4.50 లక్షలు.. రెండో విడత 2.50 లక్షలు**

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. వచ్చే దసరా నాటికి 2.18 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని చెప్పారు. రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసి, ప్రతి నియోజకవర్గానికి అదనంగా 2 వేల ఇళ్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ముందుగా పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. మూడు, నాలుగు విడతల్లోనూ అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

**500 కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున**

జనగామ నియోజకవర్గంలో గుర్తించిన 500 పూరిళ్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.

గతంలో మొదలై మధ్యలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్లు, మొండిగోడలు లేదా స్లాబ్ స్థాయిలో ఆగిపోయిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేకుండా పూర్తి చేసుకునేందుకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు.

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు రూ.2 కోట్లు**

జనగామలో గతంలో నిర్మించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు రూ.2 కోట్లను వెంటనే మంజూరు చేస్తున్నట్లు పొంగులేటి ప్రకటించారు. దసరా నాటికి వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జనగామ మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి తొలి విడతగా రూ.25 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మంజూరై టెండర్లు పూర్తయిన అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని సూచించారు.

**అర్హులెవరూ నిరాశ చెందొద్దు**

ప్రభుత్వ స్థలాలను గుర్తించి అర్హులైన పేదలకు పంపిణీ చేసి, తదుపరి విడతల్లో అక్కడ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహాయం అందిస్తామని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమన్నారు. “ఇందిరమ్మ ఇల్లు రాలేదని అర్హులైన ఏ పేద కుటుంబమూ నిరాశ చెందాల్సిన అవసరం లేదు. విడతల వారీగా ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదే. తెలంగాణను పూరిగుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం” అని పొంగులేటి స్పష్టం చేశారు.

# ఒక్కో అంగన్‌వాడీ నుంచి నెలకు వెయ్యి!

(మొదటిపేజీ తరువాయి)

కరీంనగర్ ఏసీబీ అధికారులు శనివారం ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ప్రకటించారు. ఏసీబీ వివరాల ప్రకారం.. మెట్‌పల్లి పట్టణ మండలం పరిధిలో 21 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిని తనిఖీ చేసే సమయంలో ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయకుండా అనుకూలంగా వ్యవహరించేందుకు ఒక్కో కేంద్రం నుంచి నెలకు రూ.1,000 ఇవ్వాలని సీడీపీఓ డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందింది. 21 కేంద్రాలకు నెలకు రూ.21 వేలు చొప్పున మూడు నెలలకు రూ.63 వేలుగా లెక్క తేలింది. ఫిర్యాదు మేరకు వలపన్నిన ఏసీబీ అధికారులు.. సీడీపీఓ తన కార్యాలయ ప్రాంగణం బయట రూ.63 వేలు నేరుగా స్వీకరిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అధికార హోదాను దుర్వినియోగం చేసి లంచం డిమాండ్ చేసి స్వీకరించినట్లు ఏసీబీ పేర్కొంది. నిందిత అధికారిణిని అరెస్టు చేసి కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.

# నెత్తురోడుతున్న తాడిచర్ల రోడ్లు!

- మూగజీవాల ప్రాణాలు బలితీసుకుంటున్న బొగ్గు టిప్పర్లు
- పాడి బర్రెపైకి దూసుకెళ్లిన భారీ వాహనం.. కాలు ఛిద్రం
- నిత్యం వందలాది టిప్పర్ల రాకపోకలతో గ్రామంలో ప్రాణభయం
- గుంతల రోడ్లు.. బొగ్గు దుమ్ము.. అతివేగంతో ప్రమాదాలు
- ఏఎంఆర్ కాంట్రాక్ట్ టిప్పర్లపై గ్రామస్థుల తీవ్ర ఆగ్రహం
- వేగ నియంత్రణ, రోడ్ల మరమ్మతులు, నష్టపరిహారం కోసం డిమాండ్
- చర్యలు లేకుంటే టిప్పర్లు అడ్డుకుంటామని హెచ్చరిక



**మల్హర్, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** తాడిచర్లలో బొగ్గు రవాణా చేస్తున్న భారీ టిప్పర్ల రాకపోకలు గ్రామస్థులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా గ్రామ పరిధిలో ఓ పాడి బర్రెపైకి బొగ్గు టిప్పర్ దూసుకెళ్లడంతో దాని కాలు తీవ్రంగా గాయపడింది. ఈ ఘటనతో ఏఎంఆర్ బొగ్గు రవాణా వాహనాల వేగం, రహదారుల పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాడిచర్ల మీదుగా నిత్యం పెద్ద సంఖ్యలో బొగ్గు టిప్పర్ల రాకపోకలు సాగిస్తున్నాయని, కొన్ని వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రహదారులు గుంతలమయంగా మారగా, బొగ్గు దుమ్ముతో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. గతంలోనూ టిప్పర్ల కారణంగా మూగజీవాలు ప్రమాదాలకు గురయ్యాయని పేర్కొంటున్నారు.

**మనుషులు బలైతేనే మేల్కొంటారా?**

"ఇప్పుడు మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.. రేపు చిన్నారులు, బాటసారులపై టిప్పర్లు దూసుకొస్తే బాధ్యత ఎవరిది?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో మార్పు లేదని ఆరోపిస్తున్నారు. పాడి పశువులే జీవనాధారంగా ఉన్న రైతులకు ఇలాంటి ప్రమాదాలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగులుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం చెల్లించడంతో పాటు జనావాసాల్లో టిప్పర్ల వేగాన్ని నియంత్రించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ధ్వంసమైన రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. రద్దీ సమయాల్లో గ్రామం మీదుగా భారీ బొగ్గు వాహనాల రాకపోకలను నియంత్రించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మైనింగ్, పోలీసు, స్థానిక యంత్రాంగం వెంటనే స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బొగ్గు టిప్పర్లను అడ్డుకుని ఆందోళనకు దిగుతామని తాడిచర్ల గ్రామస్థులు హెచ్చరించారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 26(మన విశ్వం):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను నల్లబెల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపాల లక్ష్మీనారాయణ, నాగేల్లి జ్యోతి, ప్రకాష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, మహేందర్, గోన నరహరి, ఎల్ఐసీ శంకరయ్య, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, అవునూరి కిషోర్ తదితరులతో పాటు స్థానిక నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా రక్త దాన శిబిరం



**మంచిర్యాల, సెప్టెంబర్ 26(మన విశ్వం ):** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా శనివారం భాజాపా మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో,రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో చెన్నూరు పట్టణం లోని మహేశ్వరి భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ హాజరై రక్తదాన శిబిరాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ పరిపాలన ప్రతి కార్యకర్తకు గర్వకారణమని అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం ఒక గొప్ప మానవతా సేవ అన్నారు. ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదని అన్నారు. ఆరోగ్యవంతమైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. "రక్తదానం చేద్దాం.. ప్రాణాలను కాపాడుదాం.. మానవత్వాన్ని చాటుదాం" అని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలో ఉన్న తల సేమియా బాధితులకు ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి గా , ముఖ్యమంత్రిగా 25 సంవత్సరాల పాటు నిరాటంకంగా దేశానికి సేవలందించిన మహనీయుడు అని కొనియాడారు. నరేంద్ర మోడీ 76వ జన్మదిన సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్తకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గశీ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, కార్యక్రమం ఇంచార్జ్ పట్టి వెంకట కృష్ణ,జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్, మంత్రి సురేఖ రామయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శివకృష్ణ, కౌన్సిలర్ గర్రెపల్లి శాంత వెంకట నరసయ్య, సీనియర్ బిజెపి నాయకులు రాపర్తి వెంకటేశ్వర్, జాడి తిరుపతి, పొన్నం లక్ష్మా గౌడ్,చెన్నూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్, చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్,పెద్దింటి పున్నం చంద్, ఏట రవికుమార్, వివిధ మండలాల కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.

## జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ



**బాచుపల్లి, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని షఫీ మర్యాదపూర్వకంగా కలిశారు. షఫీని హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బుయ్యని శివ, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, జలీల్ ఖాన్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. షకీల్, ఎం.డి. ఫెరోజ్, షేక్ షరీఫ్, ఎం.డి. జబ్బర్, ఎం.డి. యాసీమ్, ఖయీమ్, అఫాన్, గౌస్ భాయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్, హన్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మ దేవిదాస్ కుటుంబానికి లోలం శ్యాంసుందర్ పరామర్శ

### అనారోగ్యం నుంచి కోలుకున్న సరిల్‌కు ధైర్యం



**ముధోల్(లోకేశ్వరం), సెప్టెంబర్ 26(మన విశ్వం):** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ విస్తృతంగా పర్యటించారు. పార్టీ నాయకులతో కలిసి పలువురి కుటుంబాలను కలిసి పరామర్శించారు.
మండలంలోని వట్టోలి గ్రామానికి చెందిన నిమ్మ దేవిదాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న లోలం శ్యాంసుందర్..శనివారం వారి నివాసానికి వెళ్లారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ పరంగా,వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భం గా ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దుడోళ్ల సరిల్ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ,ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలె డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని శ్యాంసుందర్ ఆయన నివాసానికి చేరుకున్నారు. సరిల్‌ను పలకరించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని కోరారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ రెండు పరామర్శ కార్యక్రమాలలో వట్టోలి గ్రామ సర్పంచ్ సాయన్న, ఉప సర్పంచ్ దేవేందర్, లోకేశ్వరం మండల బీఆర్ఎస్ కన్వీనర్ (అధ్యక్షుడు) కరిపే శ్యాంసుందర్, మాజీ ఎంపీపీ సాగర్, మాజీ వైస్ ఎంపీపీ సాయన్న, తోట సంజు, మాజీ సర్పంచ్ దిగంబర్ పాల్గొన్నారు. వీరితో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అనిల్, దాసరి ప్రవీణ్, ఓంకార్, దేవేందర్, ఓరగంటి బాబు, బాబన్న, ప్రవీణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామూనూర్ విమానాశ్రయానికి ఓరుగల్లు కాకతీయ విమానాశ్రయంగా పేరు పెట్టాలి

### ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ



**టేకుమట్ల.సెప్టెంబర్ 26 (మన విశ్వం)** వరంగల్ మామూనూర్ విమానాశ్రయానికి ఓరుగల్లు కాకతీయ విమానాశ్రయం--వరంగల్ అనే పేరు పెట్టాలని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకతీయుల చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఓరుగల్లు పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా వరంగల్ ప్రాంత చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కాకతీయుల పాలనలో ఓరుగల్లు నగరం కళలు,సాహిత్యం, వాణిజ్యం,శిల్పకళతో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. రామప్ప దేవాలయం,వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట వంటి చారిత్రక కట్టడాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వరంగల్‌కు విమానాశ్రయం పేరు కూడా చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు. మామూనూర్ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వరంగల్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు పర్యాటకం,వ్యాపారం, పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలించి ఓరుగల్లు కాకతీయ విమానాశ్రయం -- వరంగల్ గా నామకరణం చేయాలని మచ్చ శ్రీకాంత్ మాదిగ కోరారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

- ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్




**కుత్బుల్లాపూర్ /గాజులరామారం, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమ చిరస్మరణీయమన్నారు. భూమి, హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, దేగల సతీష్ బాబు, బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్, నాయకులు మారయ్య, సాయినాథ్, నేత సాయి ప్రతాప్, పృధ్వి, శారద, కమలాకర్, నవాబ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి రజక కుటుంబం ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాగు దాటుతుండగా వ్యక్తి గల్లంతు



**టేకుమట్ల.సెప్టెంబర్26(మన విశ్వం)** పెన్షన్ కోసం వెళ్లి తిరిగి వస్తున్న ఓ వ్యక్తి వాగు దాటుతుండగా నీటిలో గల్లంతైన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. టేకుమట్ల మండలం ద్వారకాపేట గ్రామానికి చెందిన చిటికెల రవీందర్‌రెడ్డి పెన్షన్ కోసం ఎంపేడు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. వాగులో నీటి ప్రవాహం,లోతు ఎక్కువగా ఉండటంతో దాటే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. రవీందర్‌రెడ్డికి చెందిన లుంగీ,టవల్ వాగు వద్ద లభించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అధికారులు,పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల,సెప్టెంబర్ 26(మన విశ్వం ):**
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఆత్మగౌరవం కోసం నాటి దొరల రాచరిక పాలనను వ్యతిరేకిస్తూ ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ధైర్యసాహసాలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి త్యాగాలు, ఆశయాలు, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుబీర్ మండల సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు గ్రేడింగ్ ప్రమాణాలపై శిక్షణ



**ముధోల్ (కుబీర్), సెప్టెంబర్ 26 (మన విశ్వం):**
కుబీర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ), గ్రామ సంఘాలు (వీఓ), మండల సమాఖ్య (ఎంఎస్) కార్యవర్గ సభ్యులకు సంఘాల పనితీరు, గ్రేడింగ్ ప్రమాణాలపై శనివారం ఒక రోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఓరగల్లు మహా సమాఖ్య ప్రతినిధులు, సీనియర్ సీఆర్‌పీలు డి. శోభారాణి, బి. పుష్పలత హాజరై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంఘాల పనితీరును మెరుగుపరచడం, రికార్డులను పక్కాగా నిర్వహించడం, గ్రేడింగ్ విధానాలపై సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సెర్ప్ నిబంధనల ప్రకారం స్వయం సహాయక సంఘాల గ్రేడింగ్‌కు ప్రత్యేక విధానాలు ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని అధికారిక నివేదికలను ఉటంకిస్తూ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో భూసమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే తేల్చేయాలని కలెక్టర్ ఆదేశాలు**



**ముధోల్ (నిర్మల్),సెప్టెంబర్ 26(మన విశ్వం):** జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిబంధనల ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను గట్టిగా ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ,సర్వే శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన"భూభారతి దరఖాస్తుల పరిష్కారం – రీ–సర్వే ప్రక్రియ"పై ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, ఏ ఏ మండలాల్లో ఎక్కువ ఫైలు నిలిచిపోయాయో వాటిపై ప్రత్యేక నివేదికను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువు ముగిసినా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న డిజిటల్ రీ–సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సరిహద్దు వివాదాలను స్థానిక రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని సూచించారు. రైతులు మరియు భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగాలని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మండలాల వారీగా తానే స్వయంగా ప్రగతిని సమీక్షిస్తానని,అధికారులు లక్ష్యాలను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి (ఇ=ా), సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు (ూఇ),అన్ని మండలాల తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**రజక సంఘం మండల అధ్యక్షుడు చిలికంటి శంకర్**



**టేకుమట్ల.సెప్టెంబర్26 (మన విశ్వం)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం మండల అధ్యక్షుడు చిలికంటి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నాటి భూస్వామ్య,దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి పేదలు, కూలీలు,మహిళల హక్కుల కోసం పోరాడిన స్ఫూర్తిదాయకమైన నాయకురాలని అన్నారు. అణచివేతకు భయపడకుండా తన హక్కుల కోసం పోరాడిన ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని,భూమి,ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన ప్రజా పోరాటానికి ప్రతీక అని అన్నారు. నేటి సమాజంలో కూడా పేదలు, కార్మికులు,రైతులు, మహిళలు,విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాట్ల శ్రీనివాస్,సిపిఎం ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారాపెల్లి మల్లేష్,ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సంగి రవి,సర్పంచ్లు రచన శ్రీకాంత్,నేరెళ్ల రామకృష్ణ,బొడ్డు తిరుపతి, పొన్నం సాంబయ్య,మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి,జంగంపల్లి సారయ్య,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్,మచ్చ సరోత్తమ్,రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ‘వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక’ పై శిక్షణా కార్యక్రమం



**ముధోల్(కుభీర్),సెప్టెంబర్ 26(మన విశ్వం):**
కుబీర్ మండల కేంద్రంలోని ప్రజాపరి షత్ కార్యాలయంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ) రూపకల్పనపై శనివారం అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భీమారావు,ఎంపీఓ భీమేష్, ఏపీఓ హరిలాల్ మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలపై విస్తృతంగా వివరించారు. ప్రజల కనీస అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి,వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికల్లో చేర్చే విధానాన్ని ప్రజాపతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. స్థానిక అవసరాలకు తగ్గట్టుగా నిధులను ఎలా వినియోగించుకోవాలో సూచించారు.

# మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం


**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



టేకుమట్ల. సెప్టెంబర్26(మన విశ్వం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు,మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపించే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలు సంఘటితంగా ముందుకు సాగి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడానికి ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వేలాది మంది మహిళలు చిన్నచిన్న పొదుపులతో ప్రారంభించి నేడు స్వయం ఉపాధి రంగాల్లో విజయవంతంగా రాణిస్తున్నారని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు,వడ్డీ రాయితీలు,శిక్షణ కార్యక్రమాలు,మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు పెట్రోల్ బంకులు,ఆర్టీసీ బస్సుల నిర్వహణ,సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి ఆదాయ వనరులను మహిళా సంఘాలకు అందజేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల మహిళలు ఉపాధి పొందడమే కాకుండా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకునే అవకాశం కలుగుతుందన్నారు. మహిళలు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో కూడా ముందుకు రావాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహత్తర లక్ష్యంతో పని చేస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు బలపడితే కుటుంబం, గ్రామం,రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందుకే మహిళా సంఘాల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, స్వయం ఉపాధి రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. మహిళా సంఘాల ద్వారా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణ రెడ్డి,పంగిడిపల్లి గ్రామ సర్పంచ్ గంధం సారయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యుడు పులి తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు,మహిళా సంఘాల నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH
తెలుగు వార్తా దినపత్రిక
ఆదివారం, సెప్టెంబర్ 27, 2026


# టీం మార్వెల్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



**కుత్బుల్లాపూర్ /గాజులరామారం, సెప్టెంబర్ 26 (మన విశ్వం):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం హెచ్ఏఎల్ కాలనీ రోడ్ నెం.1లోని రవీంద్ర స్కూల్ వద్ద టీం మార్వెల్--మార్వెల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో వినాయక భక్తులు, స్థానికులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీం మార్వెల్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక ఉత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నసంతర్పణ విజయవంతానికి సహకరించిన దాతలు, వాలంటీర్లు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ భవేష్ మిశ్రా



**ముధోల్(నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 26(మన విశ్వం):**
నిర్మల్ పట్టణంలోని కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈ పాఠశాల భవనాన్ని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంగా (హాస్టల్) వినియోగించుకునేందుకు వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. భవన సముదాయాన్ని పూర్తిగా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి గృహంగా మార్చేందుకు అవసరమైన మార్పులు,చేర్పులు మరియు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలన్నారు. పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఈ భవనాన్ని బీసీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న,పలువురు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీ జెడ్పీ పాఠశాలలో ఘనంగా వ్యాసరచన పోటీలు

**- మోదీ 25 ఏళ్ల పాలన, జన్మదినం పురస్కరించుకుని నిర్వహణ**
**- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**



**ముధోల్(తానూర్), సెప్టెంబర్ 26(మన విశ్వం):**
నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఎల్వీ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పాలన పూర్తి చేసుకోవడంతో పాటు, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. దేశ ప్రగతిలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

**- ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి**
**- నియామక కమిటీలో సీజేఐకి చోటు కల్పించాలి**
**- ఓటర్ల తొలగింపుపై సమగ్ర సమీక్ష జరపాలి**
**- బీసీ హక్కుల సాధన సమితి నేత కుమారస్వామి డిమాండ్**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 26 (మన విశ్వం):**
కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రత, విశ్వసనీయతను కాపాడాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగలి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కందికొండ రాములు, మాజీ సర్పంచ్ మామిళ్ల మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, నాగలి ప్రకాష్ తదితరులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్థానం కల్పించాలని కుమారస్వామి కోరారు. ప్రస్తుతం ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర కేబినెట్ మంత్రితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం స్వతంత్రతపై సందేహాలకు తావులేకుండా నియామక వ్యవస్థ ఉండాలని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి తొలగింపునకు గురికావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఏ ఒక్క ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరక్షరాస్యులు ఇబ్బందులకు గురికాకుండా ఓటరు నమోదు, అభ్యంతరాల ప్రక్రియను సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన రికార్డులు, వీడియోలు, ఇతర సమాచారాన్ని పారదర్శకంగా భద్రపరిచే వ్యవస్థ ఉండాలని అన్నారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా ఎలాంటి రాజకీయ ప్రభావాలకు తావులేకుండా పనిచేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని, ఎన్నికల వ్యవస్థ స్వతంత్రత పరిరక్షణకు ప్రజాస్వామ్యవాదులు కృషి చేయాలని కుమారస్వామి పిలుపునిచ్చారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**టేకుమట్ల.సెప్టెంబర్26 (మన విశ్వం)**
టేకుమట్ల మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో 9వ పోషణ మాసం మండల స్థాయి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గర్భిణీ స్త్రీలు,బాలింత తల్లులు, పిల్లల దశ నుంచే పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. సీజన్ లో లభించే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు,ఇతర పోషకాహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నా రు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పాలు,గుడ్లు, ఒక్కపూట భోజనాన్ని గర్భిణీలు,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో పోషణ మాసం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది మన అంగన్వాడి మన బాధ్యత అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లులు పిల్లలకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తుకు తగిన బరువు కలిగి ఉన్నప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. పిల్లల ఆరోగ్యానికి గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు వంటి పోషకాహారాన్ని నిత్యం అందించాలని తల్లులకు, గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పించారు. పోషకాహారం,పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంత్ రామ్,ఎమ్మార్వో స్వరూప రాణి,టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, రామకృష్ణాపూర్ (టి) గునిగంటి రజిని--మహేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి,మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి,పాటు వివిధ గ్రామాల సర్పంచులు,గర్భిణీలు, బాలింతలు,తల్లులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో బైంసా కిసాన్ గల్లీ కుటుంబం ప్రతిభ



**ముధోల్ (బైంసా), సెప్టెంబర్ 26(మన విశ్వం):**
బైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన ఉత్తమ పురస్కార గ్రహీత, సామాజిక సేవకుడు తాడేవార్ కరుణాకర్ కుమార్తెలు విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తున్నారు. కరుణాకర్ కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలు వైద్య విద్య వైపు అడుగులు వేస్తూ తల్లిదండ్రులకు, బైంసా పట్టణానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. పెద్ద కుమార్తె నిఖిల వేదం పాఠశాల, బైంసాలో ప్రాథమిక విద్యను అభ్యసించి, హైదరాబాద్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థలో విద్యను కొనసాగించారు. అనంతరం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబంలోని చిన్న కుమార్తె కూడా వేదం పాఠశాల, బైంసాలో విద్యాభ్యాసం ప్రారంభించి, హైదరాబాద్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థలో చదువును కొనసాగించారు. ప్రస్తుతం బాచుపల్లిలోని శ్రీచైతన్య విద్యాసంస్థలో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఇద్దరు కుమార్తెలు విద్యతో పాటు సరస్వతీ దేవి ఆరాధనలోనూ ముందుండటం విశేషమని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే తాడేవార్ కరుణాకర్ కుటుంబం నుంచి కుమార్తెలు విద్యారంగంలో ముం దుకు సాగడం పట్ల బంధువులు, మిత్రులు,స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుమార్తెలు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్య త్తులో సమాజానికి సేవ చేయాలని తల్లిదండ్రులు ఆకాంక్షి స్తున్నారు. విద్యతో పాటు సేవాభావాన్ని అలవరచుకుని ముందుకు సాగుతున్న ఈ కుటుంబాన్ని పలువురు అభినందించారు.

# పర్యాటక ప్రాంతాల్లో విద్యార్థుల సందడి

**- ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పర్యటన**
**- ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల నుంచి 140 మంది విద్యార్థులు**
**- రామప్ప ఆలయం, సరస్సు, తాడ్వాయి అభయారణ్యం సందర్శన**




**ములుగు, సెప్టెంబర్ 26 (మన విశ్వం):**
ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కలెక్టర్, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు శనివారం ప్రత్యేక పర్యాటక పర్యటన నిర్వహించారు. ములుగు, గోవిందరావుపేట, మంగపేట, వెంకటాపురం, వెంకటాపూర్ ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి 140 మంది విద్యార్థులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ములుగు నూతన కలెక్టరేట్ భవనం వద్ద అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు జెండా ఊపి విద్యార్థుల పర్యటనను ప్రారంభించారు. జిల్లా పర్యాటక శాఖ సమన్వయ అధికారి ధర్మానాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి సుధీర్‌రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి నాయిని వీరేందర్, సహాయ పర్యాటక ప్రోత్సాహక అధికారి డాక్టర్ కుసుమ సూర్యకిరణ్‌తో పాటు యువ పర్యాటక సంఘాల బాధ్యులు డాక్టర్ రహీం మహమ్మద్, కందాల కార్తీక్‌రెడ్డి, చరణ్‌సింగ్, రవీందర్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా విద్యార్థులు తొలుత జాకారంలోని శివాలయాన్ని సందర్శించారు. అనంతరం ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, రామప్ప సరస్సును సందర్శించారు. అక్కడి నుంచి తాడ్వాయి అభయారణ్యంలోని జలగలంచ ప్రాంతం, వీక్షణ స్థలాన్ని తిలకించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ విద్యార్థులకు ఆయా ప్రాంతాల చరిత్ర, పర్యాటక ప్రాధాన్యం, అటవీ సంపద, వివిధ రకాల మొక్కల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో చారిత్రక, పర్యాటక, ప్రకృతి సంపదపై అవగాహన పెంపొందించేందుకు ఈ పర్యటనను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అధికారుల కీలక సూచనలు



**ముధోల్ (కుంటాల), సెప్టెంబర్ 26(మన విశ్వం):** నిర్మల్ జిల్లా కుంటాల మండల పరిధిలోని ఓలా, లింబా(కె) గ్రామాల్లో శనివారం ఆయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి బీవీ రమణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తోటల్లో పంటల సాగు తీరు, మొక్కల ఎదుగుదలను నిశితంగా పరిశీలించి, రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగులో రైతులు నాణ్యమైన దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్నప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ లాభసాటిగా సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో ఆయన వెంట డివిజన్ ఉద్యాన అధికారి జావిద్ పాషా, ఉద్యాన విస్తరణ అధికారి మోహిని మియా, ఏరియా మేనేజర్ ఆకాష్, క్లస్టర్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ములుగు పర్యాటక ప్రగతికి రాష్ట్రస్థాయి గుర్తింపు

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుకు ఘన సత్కారం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి చేతుల మీదుగా జ్ఞాపిక
- రామప్ప నుంచి బొగత వరకు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి గుర్తింపు
- మంత్రి సీతక్క చొరవ, ప్రోత్సాహంతోనే పర్యాటక ప్రగతి: కలెక్టర్



**ములుగు, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** ములుగు జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి చేస్తున్న కృషికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లోని శిల్పారామంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్‌కు జ్ఞాపిక అందజేసి అభినందించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధితో పాటు ములుగు జిల్లా పర్యాటక ప్రగతికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం చేశారు. ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు--వేలాడే వంతెన, బొగత జలపాతం, మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం తదితర చారిత్రక, ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో ప్రతిభ కనబరుస్తున్న అధికారుల సేవలను అభినందించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ, ప్రోత్సాహం, నిరంతర పర్యవేక్షణతో ములుగు జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. మంత్రి అందిస్తున్న సలహాలు, సూచనలు జిల్లా పర్యాటక ప్రగతికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ గౌరవం జిల్లా అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి దేశవిదేశాల పర్యాటకులను ఆకర్షించేలా కృషి చేస్తామని వెల్లడించారు.

# అబ్దుల్లాపూర్ గణపతి ఆలయానికి రూ.3.30 లక్షల హుండీ ఆదాయం



**ముధోల్(లోకేశ్వరం), సెప్టెంబరు 26(మన విశ్వం):** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ మోక్ష కర్ర గణపతి ఆలయ హుండీ ఆదాయం రూ. 3,30,750 వచ్చినట్లు ఆలయ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల ముగిసిన గణేశ్ నవరాత్రి ఉత్సవాల అనంతరం,శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు సమర్పించిన కానుకలను, హుండీ నగదును లెక్కించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భైంసాలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- పాల్గొన్న జనసేన,రజక సంఘాల నాయకులు
- ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించకపోవడం దారుణం
- జనసేన జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు



**ముధోల్ (భైంసా టౌన్), సెప్టెంబరు26(మన విశ్వం):** భైంసా పట్టణంలోని విశ్రాంతి భవనం ఎదుట రజక సంఘం, జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ రాబోయే తరాలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనలో విసునూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి అరాచకాలను ఎదురించి నిలిచిన ధీర వనిత ఐలమ్మ అని గుర్తుచేశారు. తన 4 ఎకరాల భూమిని లాక్కోవాలని చూసిన దొరలకు ఎదురొడ్డి, "భూమి నా ప్రాణం.. ఇచ్చేదే లేదు" అని గర్జించి తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికారని కొనియాడారు. భర్త మరణించినా, కొడుకు జైలు పాలైనా వెనకడుగు వేయకుండా పోరాడిన ఆమె ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. 'భూమి దున్నేవాడిదే' అనే నినాదానికి ఆమె పోరాటమే పునాది అని స్పష్టం చేశారు. ఐలమ్మ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించకపోవడం చాలా దారుణమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తాలోడ్ శ్రీనివాస్, చింతపండు మహేష్, రాహుల్,హిందూ ఉత్సవ సమితి సభ్యులు తాడేవర్ సాయినాథ్,గాలి రాజన్న, దళిత సంఘాల నాయకులు యశ్వంత్ బాన్సోడే, హౌజెకర్ ప్రకాష్, మున్నూరు కాపు సంఘం నాయకులు లంక గంగాధర్, పద్మశాలి సంఘం నాయకులు సత్యనారాయణ,రజక సంఘం నాయకులు సుంకేట శ్రీనివాస్, సాయినాథ్, భూమన్న, సాయి, బాబు, అన్నాబాహు సాటే కమిటీ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్, మీూ జిల్లా నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం నాయకుల ఆత్మీయ సన్మానం



**బెల్లంపల్లి సెప్టెంబర్ 26 (మన విశ్వం):** బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డులో ఉన్న కౌన్సిలర్ కార్యాలయంలో రజక సంఘం నాయకులు, సభ్యులు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన సమావేశంలో రజక సంఘానికి సంబంధించిన పలు అంశాలు, సంఘం ఎదుర్కొంటున్న సమస్యలు, సభ్యుల సంక్షేమం, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్య, కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు, సభ్యులను కౌన్సిలర్ శాలువాతో సత్కరించి అభినందించారు. సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

- రామంతపూర్‌లో ఘనంగా జయంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**గ్రేటర్ హైదరాబాద్, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** తెలంగాణ సాయుధ పోరాటంలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు. ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. 'దున్నేవాడిదే భూమి' నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చూపిన ధైర్యం, పోరాట పటిమ మరువలేనివన్నారు. మహిళా పోరాట స్ఫూర్తికి ప్రతీకగా ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర రావు, సూరం శంకర్, చాంద్‌పాషా, రామంతపూర్ డివిజన్ రజక సంఘం అధ్యక్షుడు దానయ్య, కార్యదర్శి జిత్తు, ప్రధాన సలహాదారు కృష్ణతోపాటురజక సంఘంనాయకులు పాల్గొన్నారు.

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH
తెలుగు వార్తా దినపత్రిక
ఆదివారం, సెప్టెంబర్ 27, 2026

# బ్యాంకు ఉద్యోగుల మూడు రోజుల సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు

**బెల్లంపల్లి /తాండూర్, సెప్టెంబర్ 26(మన విశ్వం):** సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు చేపట్టనున్న మూడు రోజుల దేశవ్యాప్త సమ్మెకు సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారాం మాట్లాడుతూ.. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని, ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకంలో ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ, 12వ వేతన ఒప్పందంలోని మిగిలిన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.2023లో ఐబీఏ, యూఎఫ్‌బీయూ మధ్య ఐదు రోజుల పని విధానంపై అవగాహన కుదిరినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపిన ప్రతిపాదనలపై ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.ప్రభుత్వ బ్యాంకింగ్ రంగాన్ని పరిరక్షించడంతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ సమ్మెకు కార్మిక వర్గం మొత్తం మద్దతుగా నిలవాలని దాగం రాజారాం కోరారు.ఈ సమావేశంలో సీపీఎం నాయకులు వేల్పుల శంకర్, బొల్లం రాజేశం పాల్గొన్నారు.



# తాడిచర్ల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**‘సందరెల్లి విశ్వేశ్వర ఆలయం’ డాక్యుమెంటరీకి ప్రథమ బహుమతి**

**ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ చేతుల మీదుగా రూ.20 వేల నగదు పురస్కారం అందజేత**




**మల్హర్, సెప్టెంబర్ 26(మన విశ్వం):** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ నెల 22న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ రీల్స్ పోటీలను నిర్వహించారు. ఇందులో కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సర విద్యార్థులు బండి శివమణి, లంకపల్లి సందేశ్, ఆర్. ఈశ్వర్ బృందం రూపొందించిన ‘సందరెల్లి విశ్వేశ్వర ఆలయం’ డాక్యుమెంటరీ రీల్ ఉత్తమ ప్రదర్శనగా నిలిచి మొదటి బహుమతిని దక్కించుకుంది.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా చారిత్రక పాండవుల గుట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. విద్యార్థులు సాధించిన ఈ ఘనతపై కళాశాల ప్రిన్సిపల్ విజయదేవి, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# సుఖాన్ని మరిచిన నా తల్లీ!

**- నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కనకాపూర్ గ్రామం మాది...**

**- ఎన్ని కథలు రాసినా పూర్తి కాని కథ ఒకటుంది, అదే... మా అమ్మ కథ!**



**నిర్మల్ జిల్లా:** ఇంటి ముంగిటి పొయ్యిలా అటు మండక, ఇటు ఆరిపోక,మధ్యలో పొగలో బంధీ అయినట్టు, కష్టాల సుడిగుండంలోనే బతుకుతుంది.ఒక కష్టం నుండి తప్పించుకుంటే, మరో కష్టం మెడకు చుట్టుకుంటుంది.ఇంటికి దూలం లాగా కుటుంబ భారాన్నంతా తన భుజాలపైనే మోస్తుంది.ఊరందరికీ కూలీ అయినా,మా ఇంటికి మాత్రం ఆమే యజమానినాన్న తెచ్చే గొడవల మధ్యలో, అమ్మను లాగి తిడుతుంటే, ఆ నోళ్లను నులిమి న్యాయం చేయాలని రక్తం మరుగుతుంది.అన్నెం పున్నెం ఎరుగని నా తల్లి, పొలం గట్ల మీద తన ఆత్మగౌరవాన్ని సైతం మా కోసం చంపుకుంటుంది.చాలీ చాలని తిండితో, తెల్లారకముందే సద్దిమూట కట్టుకొని, గొడ్డుకారం మడిచి, వాగులు వంకలు దాటుకుంటూ పరిగెడుతుంది. సూర్యుడే ఆమె గడియారం, పొద్దు వాలే వరకు పొలంలోనే చెమట చుక్క అవుతుంది. యాభై రూపాయల కోసం రాత్రయినా గడ్డ దిగదు. ఇంటికి వచ్చాక, పగిలినతన కాళ్లను చూసి “అయ్యో కాళ్లు” అంటుంది కానీ, “అయ్యో నేను” అని ఒక్కనాడూ అనుకోదు.నిజానికి మా అమ్మ అలసటకే దూరమైంది. ఆమె కష్టం అలుపెరగనిది, మాటల్లో చెప్పలేనిది. సుఖం అనే మాటను చిన్నప్పుడే మర్చిపోయింది.సుఖపడని నా తల్లిని చూస్తే, నా గుండె బరువెక్కుతుంది.ఒక్కటే నా ఆశ... ఏనాటికైనా మా అమ్మను ఈ కష్టాల సంకెళ్ల నుండి విముక్తి చేయాలి! సీనియర్ పాత్రికేయులు.. ఈర్ల గణేష్.. 9553994656

# తాడిచర్ల అంగన్‌వాడీ-8 కేంద్రంలో ఘనంగా ‘పోషణ మాసం’ వేడుకలు

**పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజ నిర్మాణం: సర్పంచ్ బండి స్వామి పిలుపు**



**మల్హర్, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** ప్రజల్లో ఆరోగ్యం, సరైన ఆహార అలవాట్లపై చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ‘పోషణ మాసం’ కార్యక్రమం తాడిచర్ల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-8 కేంద్రంలో శనివారం ఘనంగా జరిగింది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడటం, పోషకాహార లోపాన్ని నివారించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందని, ఈ సేవలను గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, సహాయకురాలు (ఆయా) స్నేహతో పాటు గ్రామ మహిళలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**- ఇళ్ల స్థలాలు, ఇళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి**

**- సమస్యలు పట్టించుకోకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరిక**

**- అక్టోబర్ 7న ఆసిఫాబాద్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ**

**- జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ రహమాన్, ఎస్.సంపత్‌కుమార్**



**కౌటాల, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయు) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కౌటాల మండల కేంద్రంలో సంఘం జిల్లా మూడో మహాసభల గోడపత్రికలను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల సమస్యలకు మాత్రం పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని స్పష్టం చేశారు. హక్కుల సాధన, పరిరక్షణ కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 7న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ రోజు గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా మూడో మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్‌గౌడ్, జిల్లా నాయకులు రాధాకృష్ణాచారి, అమూల్‌గౌడ్, జర్నలిస్టులు కె.నరేష్, ఎంఎల్ మారయ్య, చకినాల సురేష్, కె.రవీందర్, బొద్దున శ్రీనివాస్, నాగభూషణం, వినోద్, రాధాశ్యామ్, ప్రేమ్‌సాగర్, తిరుపతి, విలాస్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు,సీసీ కెమెరాలపై అవగాహన



**టేకుమట్ల.సెప్టెంబర్26(మన విశ్వం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల పోలీస్ అధికారులు సిసి కెమెరాలు వినియోగం,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శనివారం మండలంలోని రాఘవపూర్ గ్రామంలో సర్పంచ్ అంబాల కిరణ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు,సీసీ కెమెరాల వినియోగంపై పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. సీఐ వై సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సెల్ ఫోన్ లో వచ్చే వాట్సాప్ లింక్ లను క్లిక్ చేయడం వల్ల బ్యాంకు ఖాతాలో మీ యొక్క డబ్బులు సైబర్ నేరగాళ్ల ఖాతాలోకి జమవుతాయని, వాట్సాప్ మెసేజ్ ల పై క్లిక్ చేయకూడదని,సైబర్ నేరాలు జరిగే విధానాలపై ప్రజలకు వివరించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు వినియోగించడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా,నేరస్థులను త్వరగా గుర్తించడానికి ఉపయోగపడుతుందని, ఒక సీసీ కెమెరాల వంద పోలీసులతో సమానమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై అమూల్య, మొగుళ్లపల్లి ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం**



**ముధోల్ (భైంసా), సెప్టెంబర్ 26(మన విశ్వం):** భైంసా పట్టణ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను శనివారం కుబీర్ మండల విద్యాధికారి (ఎంఈఓ) విజయ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలను పరిశీలించేందుకు ఆయన ఈ తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా పాఠశాల పరిసరాలను,తరగతి గదులను ఆయన నిశితంగా పరిశీలించి,పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.
అనంతరం 10వ తరగతి గదికి వెళ్లిన ఎంఈఓ విజయ్‌కుమార్, విద్యార్థులకు కొద్దిసేపు స్వయంగా పాఠాలు బోధించారు. పాఠ్యాంశాలపై విద్యార్థుల అవగాహనను పరీక్షించేందుకు పలు ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలనురాబట్టారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ,రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి,వారిపై ప్రత్యేక శ్రద్ధ (స్పెషల్ ఫోకస్) వహించాలని స్పష్టం చేశారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు, పాఠశాల మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎంఈఓ ఆదేశించారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



**ఎల్లారెడ్డి సెప్టెంబర్ 26 (మన విశ్వం ):** ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి శుక్రవారం జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘ సభ్యులు, రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ భూ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత అని కొనియాడారు. సెప్టెంబర్ 26, 1895న జన్మించిన ఐలమ్మ 1985 వరకు జీవించారు. బాల్యంలోనే చిట్యాల నరసయ్యను వివాహం చేసుకున్న ఆమెకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నాటి కాలంలో దొరల దౌర్జన్యాలు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా ఎదిరించి పోరాటం సాగించారని తెలిపారు. పేదలు, బహుజనుల భూమి హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సోదరులు చాకలి సాయి ప్రసాద్, చాకలి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ సభ్యులు మర్లు సాయిబాబా, కుశలకంటి సాయిలు, కర్రోల మొగులయ్య, బేగరి గౌతమ్, చూడ సంజీవులు, రోడ్డ సాయిబాబా, మెగావత్ కనీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారాలి

### సలుగుపల్లిలో ఉల్లాస్ పరీక్ష సామగ్రి పంపిణీ

### ప్రతి గ్రామ పంచాయతీలో పరీక్షకు హాజరుకావాలని సూచన



**బెజ్జూరు, సెప్టెంబర్ 26 (మన విశ్వం):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం సలుగుపల్లిలో శనివారం గ్రామ సంఘ సహాయకులకు ఉల్లాస్ పరీక్ష సామగ్రిని సీసీ భద్రయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని నిరక్షరాస్య సభ్యులు ఉల్లాస్ పరీక్ష రాసి అక్షరాస్యులుగా మారాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా హాజరై పరీక్ష రాయాలని కోరారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని చదవడం, రాయడంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సంఘ సహాయకుల అధ్యక్షురాలు తిరుపతమ్మ, పార్వతి, ప్రమీల, సరిత, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వండే విషయంలో తల్లిదండ్రుల మధ్య గొడవ.. షాక్‌తో ఆరేళ్ల కుమార్తె మృతి

లక్నో: ఒక వ్యక్తి చికెన్ కొనుగోలు చేసి ఇంటికి చేరుకున్నాడు. అయితే చికెన్ వండే విషయంలో భార్య, అతడి మధ్య తీవ్ర గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల ఘర్షణ చూసిన ఆరేళ్ల కుమార్తె షాక్‌కు గురై మరణించింది. ఆ బాలిక మృతిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హతిహా గ్రామానికి చెందిన 35 ఏళ్ల ప్రమోద్ గౌతమ్, తన భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఆరేళ్ల కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. మద్యం సేవించిన అతడు చికెన్ కొనుగోలు చేసి ఇంటికి చేరుకున్నాడు. కాగా, చికెన్ వండే విషయంలో ప్రమోద్ గౌతమ్, అతడి భార్య లక్ష్మీ మధ్య వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ప్రమోద్ తన భార్యను కొట్టాడు. అయితే తల్లిదండ్రుల ఘర్షణ చూసి వారి ఆరేళ్ల కుమార్తె అయిన మహక్ తీవ్ర ఆందోళన చెందింది. ఉన్నట్టుండి ఆ బాలిక కుప్పకూలి పోయింది. కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆ బాలిక మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ బాలిక మృతదేహాన్ని పరిశీలించారు. ఆ చిన్నారి శరీరంపై ఎలాంటి గాయాల గుర్తులు లేవు. సంఘటనా స్థలంలో కూడా రక్తపు మరకల ఆనవాళ్లు కనిపించలేదు. ఫోరెన్సిక్ బృందం కూడా ఘటనా స్థలాన్ని సందర్శించింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హతిహా గ్రామానికి చెందిన 35 ఏళ్ల ప్రమోద్ గౌతమ్, తన భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఆరేళ్ల కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. మద్యం సేవించిన అతడు చికెన్ కొనుగోలు చేసి ఇంటికి చేరుకున్నాడు. కాగా, చికెన్ వండే విషయంలో ప్రమోద్ గౌతమ్, అతడి భార్య లక్ష్మీ మధ్య వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ప్రమోద్ తన భార్యను కొట్టాడు. కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆ బాలిక మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ బాలిక మృతదేహాన్ని పరిశీలించారు. తన భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఆరేళ్ల కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. మద్యం సేవించిన అతడు చికెన్ కొనుగోలు చేసి ఇంటికి చేరుకున్నాడు. కాగా, చికెన్ వండే విషయంలో ప్రమోద్ గౌతమ్, అతడి భార్య లక్ష్మీ మధ్య వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ప్రమోద్ తన భార్యను కొట్టాడు. అయితే తల్లిదండ్రుల ఘర్షణ చూసి వారి ఆరేళ్ల కుమార్తె అయిన మహక్ తీవ్ర ఆందోళన చెందింది. ఆ చిన్నారి శరీరంపై ఎలాంటి గాయాల గుర్తులు లేవు. సంఘటనా స్థలంలో కూడా రక్తపు మరకల ఆనవాళ్లు కనిపించలేదు. అయితే తల్లిదండ్రుల ఘర్షణ చూసి వారి ఆరేళ్ల కుమార్తె అయిన మహక్ తీవ్ర ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల గొడవ చూసి తట్టుకోలేక షాక్‌తో ఆ బాలిక మరణించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే బాలిక మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకనిపించలేదు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన బాలిక తండ్రిప్రమోద్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# విబేధాలు వీడి సమన్వయంతో పని చేయండి

- ఆర్భాటపు పనులొద్దు.. అవసరమైన పనులే చేపట్టండి
- పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- తిమ్మాపూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ :** గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గ్రామాల అభివృద్ధే సర్పంచుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. తిమ్మా పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజీవ్ మల్హోత్ర అధ్యక్షతన శనివారం నిర్వహిం చిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టే ముందు ఆయా పంచాయతీల ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కేవలం ఆర్భాటం కోసం పనులు చేపట్టి భవిష్యత్తులో పంచాయతీలపై ఆర్థిక భారం పడేలా చేయవద్దన్నారు. గతంలో కొంద రు సర్పంచులు హంగులు, ఆర్భాటాల కోసం చేపట్టిన పనుల నిర్వహణ ప్రస్తుతం కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు భారంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సూచించారు. పాఠశాలలపై ప్రత్యేక దృష్టి రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తొలి విడతలో మానకొండూర్ నియోజక వర్గానికి యంగ్ ఇండియా స్కూల్ మంజూరైందని, తిమ్మాపూర్ మండల పరిధిలోని యాదవులపల్లిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల పనితీరును మెరుగుపర్చేందుకు సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సర్పంచులు తరచూ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, మౌలిక వసతుల పరిస్థితి, పాఠశాల నిర్వహణపై ఆరా తీయాలని అన్నారు. సమస్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**సిబ్బందిపై పర్యవేక్షణ బాధ్యత సర్పంచులదే :** గ్రామ పంచాయతీ సిబ్బంది పనితీరుపై సర్పంచులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు. సిబ్బంది తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అన్నది రోజువారీగా పరిశీలించాలన్నారు. గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకు పోకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల పరిశుభ్రత, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఏపీఎం సంపత్, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, ట్రాన్స్‌కో ఏఈ ఖాసీం, నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. 45 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు తిమ్మాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, కొత్తపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, మొగిలిపాలెం, నల్లగొండ, నేదునూరు, నుస్తులాపూర్, పర్లపల్లి, పోలంపల్లి, పోరండ్ల, రేణికుంట, తిమ్మాపూర్, వచ్చునూరు గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

# చిప్స్ తినుకుంటూ కూల్ డ్రింక్స్ తాగితే యమ డేంజర్ ఎందుకో తెలుసా




చల్లని పానీయాలలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కొన్నింటిలో కెఫీన్ కూడా ఉంటుంది. ఇవి తాగినప్పుడు తాత్కాలికంగా దాహం తగ్గినట్లు అనిపించినా, వాస్తవానికి శరీరంలో నీరు తగ్గే అవకాశం ఉంది. అంటే డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల నీరసం, తల తిరగడం, అలసట వంటి సమస్యలు రావచ్చు. వేసవిలో శరీరానికి తగినంత నీరు అవసరం కాబట్టి నీటిని శాతాన్ని తగ్గించ కూల్‌డ్రింక్స్ తాగడం మరింత ప్రమాదకరం. ఇక చిప్స్ విషయానికి వస్తే.. చిప్స్‌లో ఉప్పు, హానికరమైన కొవ్వులు (ట్రాన్స్ ఫ్యాట్స్) ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో నీటిని తగ్గించడమే కాకుండా, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కూడా దెబ్బతీస్తాయి. దాంతో దాహం మరింత పెరుగుతుంది. ఫలితంగా మళ్లీ మళ్లీ చల్లని పానీయాలు తాగే అలవాటు పెరుగుతుంది. దీర్ఘకాలంలో బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అందుకే కూల్‌డ్రింక్స్ తరచూ తాగే అలవాటు ఉన్నవాళ్లు వాటికి బదులుగా నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి సహజ పానీయాలు తాగడం మంచిది. ఇవి శరీరానికి తేమను అందించి, ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అదేవిధంగా కూల్‌డ్రింక్స్‌చిప్స్‌కు బదులుగా వేయించిన మఖానా, వేరుశెనగలు లేదా తాజా పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# జూరిచ్ టు ఢిల్లీ విమానం ఎయిర్ ఇండియా పైలట్ సస్పెన్షన్




న్యూఢిల్లీ: ఆల్కాహాల్ పరీక్షలో ఎయిర్ ఇండియా కో-పైలట్ విఫలం అయ్యాడు. దీంతో అతన్ని విధుల నుంచి తప్పించారు. జూరిచ్ ఎయిర్‌పోర్టులో సెప్టెంబర్ 6వ తేదీన ఈ ఘటన జరిగింది. అయితే విమానం ఢిల్లీకి టేకాఫ్ తీసుకోవడానికి ముందు ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. జూరిచ్ నుంచి ఢిల్లీకి రావాల్సిన విమానానికి చెందిన కో-పైలట్ తాగి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రిలిమినరీ పరీక్షలో అతను ఫెయిల్ అయినట్లు చెప్పారు. జూరిచ్‌లో నిర్వహించిన రెండో పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఓ ప్యాసింజెర్ రూపంలో అతన్ని ఇండియాకు వెనక్కి పంపించారు. ప్రస్తుతం అతను సస్పెన్షన్‌లో ఉన్నాడు. విమాన టిక్కెట్లు పొందండితుది వైద్య పరీక్ష రిపోర్టు కోసం అధికారులు వేచి చూస్తున్నారు. కో-పైలట్ మద్యం మత్తులో ఉన్న కారణంగా... ఏఐ 151 విమానాన్ని షెడ్యూల్ ప్రకారం నడపలేకపోయి నట్లు అధికారులు చెప్పారు. ఆ విమానాన్ని మరుసటి రోజు నడిపారు. సెప్టెంబర్ 6వ తేదీన ఈ ఘటన జరిగింది. అయితే విమానం ఢిల్లీకి టేకాఫ్ తీసుకోవడానికి ముందు ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. జూరిచ్ నుంచి ఢిల్లీకి రావాల్సిన విమానానికి చెందిన కో-పైలట్ తాగి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రిలిమినరీ పరీక్షలో అతను ఫెయిల్ అయినట్లు చెప్పారు. జూరిచ్‌లో నిర్వహించిన రెండో పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఓ ప్యాసింజెర్ రూపంలో అతన్ని ఇండియాకు వెనక్కి పంపించారు. ప్రస్తుతం అతను సస్పెన్షన్‌లో ఉన్నాడు. విమాన టిక్కెట్లు పొందండితుది వైద్య పరీక్ష రిపోర్టు కోసం అధికారులు వేచి చూస్తున్నారు. క్రమశిక్షణ, బాధ్యతను దృష్టిలో పెట్టుకుని ఆ పైలట్ పై చర్యలు తీసుకోనున్నట్లు ఎయిర్ ఇండియా చెప్పింది. ఈ ఘటనకు కొన్ని రోజుల ముందు ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలోని పైలట్ కూడా డ్రగ్ పరీక్షలో పాజిటివ్‌గా తేలాడు. అతను మారిజూనా తీసుకున్నట్లు నిరార్ధణ అయిన విషయం తెలిసిందే

# 2 గంటల్లో బ్రెయిన్ ట్యూమర్ గుర్తింపు.. ఇంగ్లండ్‌లో కొత్త పరీక్ష అభివృద్ధి?



**నాటింగ్‌హామ్:** ఇంగ్లండ్‌లోని నేషనల్ హెల్త్ సర్వీస్(ఎన్‌హెచ్‌ఎస్) ఉపయోగిస్తున్న కొత్త పరీక్ష ద్వారా రోగులు తమ బ్రెయిన్ ట్యూమర్ ఏ రకానికి చెందిందో, ఏ దశలో ఉందో తెలుసుకొనే సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. కొన్ని కేసుల్లో రెండు గంటల్లోనే ఈ పరీక్ష ఫలితాలను తెలుసుకోవచ్చు. న్యూరోలాజిస్ట్ సలహా పొందండి యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్‌హామ్ పరిశోధకులు, నాటింగ్‌హామ్ దవాఖానాల ఎన్‌హెచ్‌ఎస్ ట్రస్ట్‌లోని వైద్య నిపుణులు ఈ పరీక్షను అభివృద్ధి చేశారు. ఈ పరీక్షలో శస్త్ర చికిత్స సమయంలో కణితి కణజాలాన్ని విశ్లేషించడానికి వేగవంతమైన జన్యు క్రమాన్ని ఉపయోగిస్తారు. నానోపోర్ సీక్వెన్సింగ్ సాంకేతికతను ఈ పరీక్షలో ఉపయోగిస్తారు. ఈ కొత్త పరీక్షలో రాబిన్ అనే వ్యవస్థ ద్వారా 50 మెదడు కణితి నమూనాలను పరీక్షించారు.

# రేపు సింగరేణిలో మండల స్థాయి అధికారులతో సమావేశం



**కారేపల్లి, సెప్టెంబర్ 25 :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సింగరేణి మండలంలో వివిధ ప్రభుత్వ శాఖల కార్యక్రమాలపై మండల స్థాయి సమీక్ష సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి.పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఈ సమావేశం జరగనున్నట్లు వెల్లడించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమావేశానికి హాజరుకావాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి, పెండింగ్ అంశాలు,అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను సమీక్షలో సమర్పించాలని ఆదేశించారు.

# తూప్రాన్‌లో మావోయిస్టు లేఖ కలకలం ఇద్దరు అరెస్ట్




**మెదక్ అర్బన్. సెప్టెంబర్ 25 :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం ముందు ఎర్రబట్టపై మావోయిస్టు హెచ్చరికలు రాసినా కేసులో తూప్రాన్ మండలానికి చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. గత 16వ తేదీన మేడారం సమ్మక్క- సారక్క దేవాలయంలో రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అక్కడ కూడా మావోయిస్టు హెచ్చరికలతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారుప్రభుత్వ నుంచి స్పందన రాకపోవడంతో తిరిగి తూప్రాన్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయానికి ఎర్ర ఎర్రబట్టపై హెచ్చరికల కరపత్రాన్ని నిందితులు కట్టారని ఎస్పీ తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సోషల్ మీడియా, వ్యూస్ కోసం డబ్బు సంపాదనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. ధ్యేయంగా మావోయిస్టు పేరును వాడుకోవడానికి తూప్రాన్ మండలం నాగులపల్లికి చెందిన మధు, చింతకింది శ్రీధర్ పథకం వేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి శుక్రవారంకోర్టులో హాజరు పరిచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్, ఎస్సై గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569